ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 346 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 26 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం..
# 14 మంది సజీవ దహనం







**మార్కాపురం మార్చి 25 (ప్రభాత ఉదయం)**

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్నాయి. బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. దీంతో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం ఉదయం 6-6.30 గంటల మధ్య ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

బస్సు హైదరాబాద్ నుంచి పామూరు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పలకల క్వారీల బస్సు మలుపు తిరుగుతుండగా టిప్పర్ ఢీకొట్టినట్లు సమాచారం. టిప్పర్ అతివేగమే ఈ ఘటనకు కారణంగా తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది వరకూ ప్రయాణికులు ఉన్నారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, పామూరు ప్రాంతానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.



## పెట్రోల్, డీజిల్, గ్యాస్
# కొరత లేదు

**వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం**

**ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి**

**క్యాన్లు, డబ్బాల్లో ఇంధనం నింపుకుంటే చర్యలు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ కొరత ఏర్పడుతోందనే ఆందోళనలపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌కు కొరత లేదని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. హైదరాబాద్‌లో మంగళవారం కొన్ని బంకులు పెట్రోల్ లేక మూసివేయడంతో జనం ఆందోళనకు గురయ్యారు. దీంతో సాయంత్రం నుంచి బంకుల ముందు క్యూ కట్టారు. ఉదయం నుంచి ఇదే పరిస్థితి కనిపించడం, దీనికి తోడు పలు బంకులు మూతపడటంతో ఉత్తమ్ స్పందించారు.

తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని ..మిగతా 2లో



# దమ్ముంటే నాపై పోటీకి రావాలి



## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ..మిగతా 2లో

## జీవన్ రెడ్డి
# రాజీనామా

**40 ఏళ్ల అనుబంధానికి స్వస్తి**

**రేవంత్‌పై ధ్వజమెత్తుతూ కాంగ్రెస్‌కు రాజీనామా**

**జగిత్యాల, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. జగిత్యాలలో కార్యకర్తల సమక్షంలో తన రాజీనామా లేఖను విడుదల చేసిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ హైకమాండ్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నానని, గౌరవం లేని చోట ఉండలేకే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను పార్టీలోకి తీసుకోవడం, ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడంపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చిన అసలైన కార్యకర్తలను పక్కన పెట్టి, ఇన్నాళ్లూ తమను ఇబ్బంది పెట్టిన వారికే పెద్దపీట వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన వెన్నంటి ఉన్న కీలక నాయకుడు చనిపోతే సీఎం కనీసం పరామర్శించలేదని, రేవంత్ రెడ్డి తనకు అండగా నిలబడలేదని ఆరోపించారు. ఇకపై రేవంత్ రెడ్డి విధానాలపైనే తన పోరాటం ఉంటుందని ప్రకటించారు. మరోవైపు, జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చివరి వరకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జీవన్ రెడ్డి తన నిర్ణయానికే కట్టుబడ్డారు. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి ఉన్న బలమైన కేడర్ ఇప్పుడు ఆయన వెంటే నడిచే అవకాశం ఉంది. ..మిగతా 2లో

# భట్టితో కేటీఆర్ భేటీ



**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను పట్టిపీడిస్తున్న సంక్షోభం నుంచి నేతన్నలను గట్టెక్కించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవ తీసుకున్నారు. ఈరోజు సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఆయన, సిరిసిల్ల నియోజకవర్గంలోని పవర్ లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ భేటీ అందరినీ ఆకట్టుకుంటోంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న సుమారు రూ. 38 కోట్ల విద్యుత్ బకాయిలు, పేరుకుపోయిన బ్యాక్ బిల్లింగ్, సర్‌ఛార్జ్‌లను తక్షణమే మాఫీ చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న విధంగానే పరిశ్రమకు నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని, పాత బకాయిలతో సంబంధం లేకుండా నేతన్నలకు వెసులుబాటు కల్పించాలని విన్నవించారు. పరిశ్రమ సంక్షోభంలో ఉండటంతో నేతన్నలు మళ్ళీ ఆత్మహత్యల బాట పట్టే ప్రమాదం ఉందని, వారికి తక్షణమే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలిపారు.



## ఇప్పపువ్వు సారాకు
# ఇందిరమ్మ పేరు పెట్టద్దు

**బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై**

**శాసనసభలో గందరగోళం**

**తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

ఇప్పపువ్వు సారాకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దంటూ బీజేపీ శాసనసభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. బడ్జెట్ పద్దుల చర్చ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలపై మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు.

ఇందిరాగాంధీ పేరును ప్రస్తావించడంపై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ పేరును తీసుకురావడం ..మిగతా 2లో

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు కూరగాయలు

## తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 25(ప్రభాత ఉదయం)**

మేలైన మార్కెట్ డిమాండ్ ఉండి, మిగతా అన్ని పంటలతో పోలిస్తే తక్కువ కాలంలో నికర లాభాలు ఇచ్చేవి కూరగాయ పంట లేనని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుండి ఎంపిక చేసిన ఏడు జిల్లాల రైతు కూరగాయల రైతు వాలంటీర్లకు కూరగాయల సాగుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేంద్రియ, సహజ పద్ధతుల్లో సాగుచేస్తే కూరగాయలకు మంచి ఆదరణ ఉందని ఆయన అన్నారు. కేవలం టమోటా వంటి పంటలనే కాకుండా ప్రతి రైతు కనీసం నాలుగైదు కూరగాయ పంటలు సాగు చేస్తే ప్రతి గ్రామం కూడా వాటి మార్కెటింగ్ కు అనువుగా ఉంటుందన్నారు. దేశవాళీ కూరగాయపంటల్లో విత్తనోత్పత్తి చేపట్టి రైతులకు అందించేందుకు విత్తనాభివృద్ధి సంస్థ సిద్ధంగా ఉందని అన్వేష్ రెడ్డి తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు



తగ్గించుకోనేందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పద్ధతులు ఉపయోగించి కూరగాయ పంటల సాగు చేపట్టాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులైన రైతుల ఆధ్వర్యంలో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగితే భవిష్యత్తులో ఎటువంటి డోకా ఉండదని అన్నారు. దీర్ఘకాలిక ఎల్ నినో ప్రభావం భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వరి, ప్రత్తి వంటి పంటల కంటే కూడా కూరగాయలు సాగుతూనే సాగు బావుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీగా పెరుగుతున్న పామ్ ఆయిల్ తోటల్లో సైతం కూరగాయల పంటలను అంతర పంటలుగా వేసుకుంటే అదన పాదాయం కచ్చితంగా ఉంటుందని ఆయన తెలిపారు. కోతుల బెడద తగ్గించేందుకు సోలార్ ఫెన్సింగ్ మేలైన పరిష్కారమని, అలాగే తునికి, ఇరికాకు చెట్లను అడవులకు దగ్గరగా బాగా పెంచితే కోతులు పంట పొలాల్లోకి రావని తెలిపారు. ప్రతి రైతు తనవంతుగా 10 నుంచి 15 మంది ఇతర రైతులను కూరగాయల సాగుకు మళ్ళించాల్సిన అవసరం ఇప్పుడు ఉందని అన్నారు. శిక్షణకు హాజరైన నాలుగు జిల్లాల రైతులకు క్షేత్ర పర్యటన నిర్వహించి, సాంకేతికతలను ప్రత్యక్షంగా చూపించారు. రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు నేరుగా సమాధానాలు ఇచ్చారు. సర్టిఫికెట్ల అందించారు. కార్యక్రమంలో, కూరగాయల పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ అనిత కుమారి, ఉద్యాన శాఖ జె డి ఏ పద్మనాభ, ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, డాక్టర్ నిఖిల్, అశ్విన్, శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పపువ్వు సారాకు
# ఇందిరమ్మ పేరు పెట్టద్దు

మొదటి పేజీ తరువాయి...
సరికాదని, రాకేశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా, తప్పుదొర్లిందని ఒప్పుకోవాలని మంత్రులు అన్నారు. ఇందిరమ్మపై బీజేపీకి అంత కోపమెందుకని ప్రశ్నించారు. క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు.

**తప్పు చేస్తే క్షమాపణ చెబుతా.. కానీ: రాకేశ్ రెడ్డి**

తాను తప్పు చేస్తే క్షమాపణ చెబుతానని, కానీ తన మాటల్లో ఎలాంటి తప్పులేదని రాకేశ్ రెడ్డి అన్నారు. వాళ్లు మాట్లాడిందే ఈ సభలో నడుస్తుందంటే ఎలా అని ప్రశ్నించారు. అసలు గతంలో కొందరు ఇందిరమ్మపై తప్పుగా మాట్లాడితే మొదట ఖండించింది తానే అన్నారు. ఇక్కడి వారు ఎవరూ ఖండించలేదని తెలిపారు. తాను తప్పు మాట్లాడితేనే క్షమాపణ చెబుతానని అన్నారు. ఎలాంటి దురుద్దేశంతో మాట్లాడలేదని స్పష్టం చేశారు.

తమను చూస్తు 'తమాషాగా' ఉందా అని అంటున్నారని, ఎందుకు బెదిరిస్తున్నారు, ఏం చేస్తారని రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యలపై సభా కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే సభలో ఇష్టారీతిన మాట్లాడిన వారు ఉన్నారని, వారు ఏం చేసినా చెల్లుతుందా అని ప్రశ్నించారు. కొత్తవాళ్లు రాజకీయాల్లోకి వచ్చి, ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీకి బాధగా ఉన్నట్లు ఉందని అన్నారు.

అన్ని పథకాలకు ఇందిరమ్మ పేర్లు పెడుతున్నారని, కాబట్టి ఈ పథకానికి కూడా ఆ పేరు వద్దని మాత్రమే తాను సూచించానని అన్నారు. కానీ ఉక్కుమహిళ ఇందిరమ్మను తాను అగౌరవపరచలేదని అన్నారు. ఈ పార్టీలో గెలిచి ఆ పార్టీలోకి వెళ్లిన వారు ఉన్నారని విమర్శించారు.

**కేసీఆర్‌ను అన్నప్పుడు ఈ నిబంధన ఎక్కడకు పోయింది: హరీశ్ రావు**

ఒక్క విషయాన్ని పట్టుకుని లాగవద్దని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతులు సహా రాష్ట్రంలోని వివిధ సమస్యలపై మాట్లాడకుండా ఒక్క విషయాన్ని తీసుకుని సాగదీయడం సరికాదని అన్నారు. రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పని చెబుతున్నారని, మరి గతంలో తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను విమర్శించినప్పుడు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది కదా అని అన్నారు.

# ప్రియుడి కోసం కన్నతల్లి హత్య

## ఇంట్లోనే పూడ్చిపెట్టి 10 నెలలుగా నాటకం!

## హైదరాబాద్‌లో ఘోరం..





మృతురాలు అంజు



నిందితురాలు ఇషికా

**హైదరాబాద్, మార్చి 25(ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరంలో పది నెలల క్రితం జరిగిన ఓ మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ప్రేమకు అడ్డుచెబుతోందన్న కారణంతో కన్నతల్లినే ఓ కూతురు తన ప్రియుడితో కలిసి హత్య చేసి, మృతదేహాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ భరత్‌నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. ఓ బైక్ ఆధారంగా పోలీసులు ఈ కేసును ఛేదించారు. వివరాల్లోకి వెళితే... భరత్‌నగర్‌కు చెందిన అంజు అనే మహిళ పది నెలల క్రితం అదృశ్యమైంది. దీంతో ఆమె పెద్ద కుమార్తె బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పది నెలలుగా దర్యాప్తు చేస్తున్నా కేసు కొలిక్కి రాకపోవడంతో పోలీసులు దీన్ని సవాలుగా తీసుకున్నారు. ఈ క్రమంలో అంజు చిన్న కుమార్తె ఇషిక, ఆమె ప్రియుడు మౌంటీరాజ్‌పై అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు వాడిన బైక్ ఈ కేసులో కీలక ఆధారంగా మారినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో ఇషిక అసలు నిజాన్ని అంగీకరించింది. ఇషిక, మౌంటీరాజ్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని, సహజీవనం చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. అయితే, వీరి ప్రేమ వ్యవహారాన్ని తల్లి అంజు తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రియుడిని వదిలేయాలని కూతురిని మందలించింది. దీంతో తమ ప్రేమకు అడ్డుగా ఉందని భావించి, తల్లిని హతమార్చాలని ఇషిక, మౌంటీరాజ్ నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం అంజును దారుణంగా హత్య చేసి, ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని అదే ఇంట్లో గొయ్యి తీసి పూడ్చిపెట్టారు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు నటిస్తూ, తన అక్కతో కలిసి తల్లి కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ దారుణ ఘటన బయటపడటంతో పోలీసులు ఇషిక, మౌంటీరాజ్‌లను అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు మెజిస్ట్రేట్ సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసే పనులు చేపట్టారు. కేవలం నాలుగు రోజుల పరిచయమైన ప్రియుడి కోసం కన్నతల్లిని కూతురే కిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.





# జీహెచ్‌ఎంసీ కమీషనర్, జలమండలి ఎండీ జాయింట్ ఇన్‌స్పెక్షన్

## అంబర్ పేట్ ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గంలో పర్యటన

## అంబర్ పేట్ ప్రాంతంలో మురుగు సమస్య కట్టడికి కార్యచరణ

## ఇరుశాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 25(ప్రభాత ఉదయం)**

అంబర్ పేట్ శాసనసభ నియోజకవర్గంలో మురుగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇరుశాఖల ఆధ్వర్యంలో సంయుక్త కార్యచరణ చేపట్టనున్నారు. నియోజకవర్గం అంబర్ పేట్, పటేల్ నగర్, గోల్నాక ప్రాంతంలోని నాలా పరివాహక ప్రాంతంలో వర్షాకాలంలో ఈ ప్రాంత నివాసులు పలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమీషనర్ కర్ణన్, స్థానిక శాసన సభ్యుడు కాలేరు వెంకటేష్ కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు విభాగం చేపట్టిన నాలా విస్తరణ పనుల కారణంగా సమీప ప్రాంతాలలో జీహెచ్‌ఎంసీ చిన్న చిన్న రెయిన్‌వాటర్ డ్రైన్లు, జలమండలికి సంబంధించిన సీవరేజ్ లైన్ల ను ధ్వాంసం చేయడంతో మురుగు సమస్య తీవ్రమైంది. మొదటగా.. కింగ్స్ హోటల్, అంబర్‌పేట్ ప్రాంతంలో ఉన్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పునర్ నిర్మాణం సాధ్యాసాధ్యాలు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి పటేల్ నగర్ నాలా వరకు ఉన్న వాన నీటిని కాలువను పరిస్థితిని అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే, పోలీస్ గ్రౌండ్స్ గుండా కొత్త స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపడితే ఓ మేరకు సమస్య తీరినట్టేనని అంచనా వేశారు. అలాగే, దీనికి సమాంతరంగా ట్రంక్ సీవర్ పైప్ నిర్మించాలని జలమండలి ఎండీని కోరారు. ఈ సందర్భంగా నాలా విస్తరణ పనుల సమయంలోని సమాంతరంగా జలమండలి సీవరేజ్ లైన్ల నిర్మాణం సైతం పూర్తి చేయాలని జలమండలి అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిర్మాణ సమయంలో సీవరేజ్ ఫ్లోకు అనుగుణంగా సీవరేజ్ లైన్ల లెవల్ మ్యాచ్ అయ్యేలాగా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ ప్రాంతంలో ఉన్న ఇంటర్‌సెప్షన్ ఊ డైవర్షన్ (ఐడీ) వ్యవస్థను పరిశీలించారు. మురుగు నీటి ప్రవాహాలు సక్రమంగా ఎస్టీపీకి అనుసంధానం ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అలాగే కమిషనర్ తో కలిసి మూసారంబాగ్ ఫ్లైఓవర్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ, పనులు సమీక్షించారు. అనంతరం డి-మార్ట్ వద్ద ఉన్న నాలాను పరిశీలించి, భవిష్యత్తులో మురుగు నీటిని నాలాలలోకి మళ్లించకుండా పూర్తి స్థాయి సీవరేజ్ వ్యవస్థకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఇరు శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో వర్షపు నీటి పారుదల వ్యవస్థ, మురుగు నీటి నిర్వహణ , మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ సామ్రాట్ అశోక్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎం సుబ్రహ్మణ్యం, జీఎంశ్రీధర్ రెడ్డితో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దమ్ముంటే నాపై
# పోటీకి రావాలి

మొదటి పేజీ తరువాయి...
మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఈరోజు డిమాండ్ 17,246 కిలోలీటర్లు కాగా, 17,898 కిలోలీటర్లు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం కారణంగా డిమాండ్ 25 శాతం పెరిగినప్పటికీ, సరఫరా సగటుకు మించి 22 శాతం అధికంగా కొనసాగుతోందని, అదనంగా 16,000 కిలోలీటర్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, 1,200 అదనపు ట్యాంకర్లను రంగంలోకి దించామని పేర్కొన్నారు. ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించం : కొన్ని పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపించడం ట్యాంకర్లు ఇంకా చేరుకోనందువల్లేనని, నిజమైన కొరత కారణంగా కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చాలాచోట్ల ప్రజలు భయంతో ముందు జాగ్రత్త కోసమని క్యాన్లు, కంటెయినర్లలో పెట్రోల్, డీజిల్ తీసుకెళ్లడంపై మంత్రి స్పందించారు. ఇలా క్యాన్లలో తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేసినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పామాయిల్ సాగు రైతుకు ఎంతో దోహదం

## గద్వాల డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఎం రాజశేఖర్

## గద్వాల మండలం బీరెల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం)**

గద్వాల మండలం పరిధిలోని బీరెల్లి గ్రామం పంచాయతీ ఆఫీస్ ఆవరణలో బుద వారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ , వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. గద్వాల డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఎం రాజశేఖర్ మాట్లాడుతూ...

**పామాయిల్ సాగుపై ముఖ్యాంశాలు:**

గ్రామాల్లో ప్రతి రైతుకు ఆయిల్ పామ్ లాభాలపై పూర్తి అవగాహన కల్పించడమే సదస్సు ఉద్దేశ్యం అని అన్నారు .





అధిక సబ్సిడీలతో పాటు ప్రభుత్వం గ్యారెంటీ ధర నిర్ణయించి, దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు నేరుగా లాభాలు చేకూరేలా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ పనిచేస్తోందన్నారు.. దేశంలో వంటనూనెల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో, ఆ అవసరాన్ని దేశీయంగా తీర్చేందుకు ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహిస్తోంది. ఒకసారి నాటితే 25--30 సంవత్సరాల పాటు ఆదాయం ఇచ్చే దీర్ఘకాలిక పంట. 3వ సంవత్సరం నుంచి పండ్లు రావడం ప్రారంభమై, 4వ సంవత్సరం నుంచి పూర్తి దిగుబడి లభిస్తుంది. ఒక ఎకరాకు మంచి దిగుబడి వస్తుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మిల్లులు కొనుగోలు చేస్తాయి. త్వరలోనే గద్వాల్ జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**దీర్ఘకాల ఆదాయం, అధిక దిగుబడి .లికార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**

గ్రామ సర్పంచ్ కవిత రాధాకృష్ణ రెడ్డి ,జెడ్పి మాజీ వైస్ చెర్మన్ రమేష్ నాయుడు ,మాజీ సర్పంచ్ జయన్న వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరి , గద్వాల మండల ఆయిల్ పేడ్ ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్.అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ సదస్సు ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మంచి అవగాహన కల్పించారు.

## 'వందేమాతరం' పాడటం
# తప్పనిసరి కాదు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 25(ప్రభాత ఉదయం) :**

ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది.

# మాజీ కార్పొరేటర్ సర్ఫరాజ్ సిద్ధిఖీ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్









మాజీ కార్పొరేటర్, మజ్లిస్ నాయకులు సర్ఫరాజ్ సిద్ధిఖి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ లో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ తదితరులు



ఈద్ మిలాప్‌లో పాల్గొన్న కాలనీ వాసులు

**బుద్వేల్, మార్చి 25(ప్రభాత ఉదయం) :**

మజ్లిస్ నాయకులు సర్ఫరాజ్ సిద్ధిఖీ బుధవారం రాత్రి రాజేంద్రనగర్ గోల్డెన్ హైట్స్ కాలనీలో ఏర్పాటు. చేసిన ఈద్ మిలాప్ లో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, వలకుమా ఏసీపీ జావీద్ లతో పాటు నాయకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, ముజాహిద్ సికందర్, సుజాద్ పటేల్, ఖయ్యూమ్ బాయ్, తదితరులు

# ఈ నెల 27న నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలి

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని రామాలయాలు, దేవాలయాలలో ఈ నెల 27న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిం చడానికి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కరపత్రాలు, వాట్సాప్ ల ద్వారా ప్రచారాలు చేసు న్నారు.

**రాంబాగ్ రామాలయంలో....**

అత్తాపూర్ రాంబాగ్ రామాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. నిజాం నవాబుల కాలంలో నిర్మించిన పురాతన రామాలయ ంలో ప్రతి సంవత్సరం వందలాది మంది భక్తుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుంది.

**రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరిహర క్షేత్రం)లో...**

రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరిహర క్షేత్రం) లో ఈ నెల 27న శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం, స్వామి వారికి అభిషేకాలు, ఉదయం 10 గంటలకు ఉత్సవ మూర్తుల పల్లకి సేవ ఊరేగింపు, ఉదయం 10:30 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యుల ఆధ్వర్యంలో అం గరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. అనంతరం వడపప్పు, పాణకం పంపిణీ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉ ంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీరామ రక్ష స్తోత్రమ్, హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు.


శ్రీ సీతా రామ చంద్ర స్వామి


**బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో...**

బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం, ప్రేమావతిపేట్ శ్రీ పాండురంగస్వామి దేవాలయం, బవానీ కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు ఉప్పర్ పల్లి, అత్తాపూర్,హైదర్ గూడ , శివరాంపల్లి, మేడిబావి, బాబుల్ రెడ్డినగర్, మార్కండేయనగర్, సాయిబాబానగర్, ప్రగతి కాలనీ, మైలార్దేవుపల్లి, పద్మశాలిపురం, గగన్ పహాడ్ బస్తీలలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నప్రాంతాలు

**రాజేంద్రనగర్, మార్చి25 (ప్రభాత ఉదయం)**

వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం ఈ క్రింది ప్రాంతాలలో స్వల్ప వ్యవధి పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంని. కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.సాయంత్రం 16:00 నుండి 17:00 గంటల వరకు దుర్గానగర్, కల్లు కాంపౌండ్, దుర్గా హిల్స్, నాగమల్లె వెంచర్, దుర్గామాత ఆలయ ప్రాంతం, అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంతం, శాంతినగర్, గణేష్ నగర్, పయనీర్ స్కూల్, గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాల, విజయ్ సేల్స్, న్యూ మెఫిల్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్,వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.




ధ్వంసం చేయడానికి సిద్ధం చేసిన నాన్ డ్యూటీ మద్యం సీసాలు

# రూ.60 లక్షలు విలువ చేసే నాన్ డ్యూటీ, డ్యూటీ పేయిడ్ మద్యం బాటిళ్లు ధ్వంసం

**బుద్వేల్ మార్చి 25 (ప్రభాత ఉదయం)**

వివిధ కేసులలో సీజ్ చేసిన రూ. 60లక్షల విలువ చేసే డ్యూటీ పెయిడ్, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లను బుధవారం ఉప్పర్పల్లిలో గల శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పంచుల సమక్షంలో రోడ్డు రోలర్ తో ఎక్రైజ్ అధికారులు తొక్కించి ధ్వంసం చేశారు. 103 కేసులకు సంబందించిన 3,077లీటర్ల సామర్థ్యం గల 6,859 మద్యం బాటిళ్లతో పాటు 44 బీరు బాటిళ్లను ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ, శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె క్రిష్ణప్రియ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ ఇన్స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు లు వివరాలు వెల్లడిం చారు. గోవా, హర్యానా, ఢిల్లీ, లక్నో తదితర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన నాన్ డ్యూటీ మద్యం తో పాటు వివిధ కేసులలో పట్టుబడిన డ్యూటీ మద్యం బాటిళ్లను ఈ సందర్భంగా ధ్వంసం చేసినట్లు తెలి పారు. ఇతర రాష్ట్రాల నుంచి విమానంలో గానీ, ట్రైయిన్లలో గాని, బస్సులలో గానీ మద్యం బాటిళ్లను తీసుకురావద్దన్నారు. అది చట్టరీత్యా నేరం అని గుర్తు చేశారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు


పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, తయారు యంత్రాలు

# 70 క్వింటాళ్ల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృంధం, అహార కల్తీ నియంత్రణ విభాగం అధికారులతో కలసి బుధవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎం ఎం పహడీ లో గల డెక్కన్ ట్రేడర్స్ గోదాములపై ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 70క్విటాళ్ల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, ప్రమాదకర రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. ఈ కేసులో సికింద్రాబాద్ సిల్వర్ జూబ్లీ సొసైటీ కి చెందినన సోహెల్ చరానియా (38), అదే ప్రాంతానికి చెందిన రహీమ్ చరానియా (36), అమిత్ చరానియా (35) లను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ విలువ రూ. 3. 5లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఎం ఎం పహడీలో రెండు వేర్వేరు ప్రాంతాలలో గోదాములు నడుపుతు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొం దాలని శాంటిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సిథటిక్ ఫుడ్ కలర్, వెల్లుల్లి పొట్టును కలిపి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఇలా తయారు చేసిన నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు ప్లాస్టిక్ డబ్బాలలో నింపి నగరంలోని హోల్సేల్ దుకాణాలలో, క్యాటరింగ్ కోసం సరఫరా చేసు న్నారని దాడిలో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సీహెచ్ యదేందర్, తెలిపారు.



# కల్తీ, హానికరమైన పదార్థాలు, కెమికల్స్ ను ఉపయోగించి అపరిశుభ్రమైన వాతావరణంలో డోనట్స్ బన్స్, కేక్స్ తయారీ చేస్తున్న ముగ్గురు అరెస్ట్

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీ పేరుతో కాటేదాన్ ఇం దిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో కల్తీ, హానికరమైన పదార్థాలు, కెమికల్స్ వాడి చిన్న పిల్లలు తినే డోనట్స్ బన్స్, కేక్స్ తయారు చేస్తున్న కత్రేశన్, అఫ్రిది అన్సారి, యాసీన్ లను మైలార్దేవుపల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి సోడియం బెన్సోమేట్ 15కిలోలు, 20 కిలోల బేకింగ్ పౌడర్, 15 కిలోల సోర్బిక్ యాసిడ్, 15కి లోల కాల్షియం ప్రోసైనేట్, 20కిలోల పోటాషియం సోబ్రేట్, 120 కిలోల డాల్డా, కుళ్లిపోయిన 330 కోడిగుడ్లతో పాటు వివిధ పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరు నిబంధనలకు విరుద్దంగా ఈ డోనట్స్ బన్స్, కేక్స్ తయారు చేస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. కుళ్లిపోయిన కోడి గుడ్లు ఉ పయోగించడంతో పాటు వివిధ రకాల కెమికల్స్ వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో జార్ఖండ్ నివాసి ప్రస్తుతం కాటేదాన్ లో నివాసం ఉ ంటున్న అఫ్రిది అన్సారి (22), అదే ప్రాంతానికి చెందిన యాసిన్ (32), చాంద్రాయణగుట్ట కు చెందిన కత్రేశన్లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



పాడైన కోడి గుడ్లు, కల్తీ డోనట్స్ బన్స్


తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి ఆహ్వానం పలుకుతున్న దళిత నాయకులు

# మహనీయుల జయంతి ఉత్సవాలకు రండి

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో ఏప్రిల్ మాసులో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతు బుధవారం ఉత్సవాల కమిటీ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి ఆహ్వానం అందజేశారు. గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసిన వారిలో రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్, కో చైర్మన్ నందిగామ నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్, కోశాధికారి పలుగుచెరువు మహేందర్, నాయకులు పి. జీవన్ దాస్ , పంబాల జనార్ధన్, పోతురాజు యాదయ్య, పి.మోహన్ రావు , ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ రాజ్ కుమార్ , అనుమూల జాన్ పాల్ , సంజీవ, నర్సింహ్మా, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న రెవరెండ్ డాక్టర్ జి ఎస్ విజయ భూషణం

# పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు, కోశాధికారి లకు అభినందనలు

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ మండలానికి నూతనంగా నియమితులైన పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ లను గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకలు రెవరెండ్ డాక్టర్ జి విజయభూషణం, డైరెక్టర్ రెవరెండ్ ప్యాట్రిక్ లు అభినందించారు. బుద్వేల్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వారిని తమ నివాసానికి ఆహ్వానించారు. ఫెలోషిప్ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి స్వర్ణకుమార్, రెవరెండ్ కె సుందర్ పాల్ లు పాల్గొన్నారు.


ఉగాది పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ కు చెందిన కవి, గాయకులు, రచయిత మన్నే మహాత్మారావును సన్మానించి జ్ఞాపకం అందజేస్తున్న నిర్వాహకులు



రాజేంద్రనగర్ లో పెట్రోల్ బంక్ ల వద్ద రద్దీ

# పెట్రోల్ బంకుల వద్ద కొనసాగుతున్న వాహనదారుల రద్దీ

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం):**

పెట్రోల్ బంకుల వద్ద బుధవారం కూడా వాహనదారుల రద్దీ కొనసాగింది. డీలర్లకు అడ్వాన్స్ పేమెంట్ చేస్తేనే పెట్రోల్, డీజీల్ లు బంకులకు సరఫరా చేసా మని చెబుతుండటంతో చాలా మంది పెట్రోల్ బంకుల నిర్వాహకులు సకాలంలో డబ్బులు చెల్లించక పోవడంతో పెట్రోల్ కొరత ఏర్పడింది. బంకుల్లో పెట్రోల్, డీజీల్ దొరకదే మోనని వాహనదారులు పెద్ద సం ఖ్యలో పెట్రోల్ బంకులకు చేరుకుం టుండటంతో వాహనాల రద్దీ ఎక్కువైంది. బుధవారం బుద్వేల్ బన్సీలాల్నగర్ రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంకు తో పాటు బుద్వేల్ రైల్వే స్టేషన్ లో ఉన్న హెచ్పీ పెట్రోల్ బంకు, హైదర్గూడ లో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. వాహనదారులు తెరిచి ఉన్న పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కనిపించారు.

# జనగామ జిల్లా కలెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కి ఫిర్యాదు చేసిన వనిత టీ స్టాల్ బాధిత మహిళ

**కలెక్టర్ పై బాధిత మహిళా ఇచ్చిన ఎస్సి , ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు దర్యాప్తు వేగవంతం చేయండి**

**బాధిత మహిళ కు న్యాయం చేయాలని జనగామ డిసిపి ని ఫోన్లో ఆదేశించిన**

**ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**



ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ కు పిర్యాదు చేస్తున్న బాధితులు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చర్యల పై వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు పాలమాకుల చిన్న మంజుల బుధవారం హైదరాబాదులోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని కలిసి ఫిర్యాదు చేశారు.

**బాధిత మహిళా ఫిర్యాదు లోని వివరాలు**

ప్రభుత్వం శాంక్షన్ చేసిన ఇందిరా శక్తి మహిళా పథకం వనిత టీ స్టాల్ ను కలెక్టర్ ఆఫీస్ ప్రహరీ గోడ బయట మూల వద్ద ఉన్న వనిత టి స్టాల్ ను అక్కడి నుండి తొలగించాలని మున్సిపల్ రెవెన్యూ కరెంటు ఫుడ్ సేఫ్టీ డిపార్టెంట్ అధికారులతో ఈ నెల 10 వ తేది నుండి ఇబ్బందుల గురిచేస్తూ టి స్టాల్ ను తొలగించాలని క్రేన్లు జెసిబి లతో తొలగించే ప్రయత్నం చేసి తనను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసారని, ఈ విషయం పైన కలెక్టర్ ను కలిసి తన బాధ చెప్పుకుందామని వెళ్లి కాళ్ళ, ఏళ్ల పడిన కూడా కనీసం పట్టించుకోకుండా అవమానకరంగా చూస్తూ అవమానపరిచాడని, తన గన్మెన్ నరసయ్యతో బలవంతంగా తన మీద చేయి వేసి మహిళా అని చూడకుండా నెట్టివేయించాడని తన పట్ల అవమానకరమైన పద్ధతిగా వ్యవహరించిన జనగామ జిల్లా కలెక్టర్ పైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులు పేర్కొన్నారు. వెంటనే స్పందించిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఈ అంశంపై కలెక్టర్ కు నోటీసు జారీ చేస్తానని సీఎంకు కూడా లేక వ్రాస్తానని తెలిపారు. అదేవిధంగా బాధిత మహిళా జనగామ పోలీస్ స్టేషన్లో కలెక్టర్ పైన ఇతర అధికారుల పైన ఫిర్యాదు చేసిన విషయాన్ని తెలుసుకొని జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ తో ఫోను ద్వారా మాట్లాడి సంబంధిత బాధిత మహిళా ఇచ్చిన ఎస్సి, ఎస్టీ ఫిర్యాదు పై దర్యాప్తు వేగవంతం చేసి చర్య తీసుకొని బాధిత మహిళకు న్యాయం చేసి తనకు తెలియజేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో బాధిత మహిళ వెంట డిఎస్ఎంఎం జాతీయ కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత, అంబేద్కర్ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు తిప్పారపు విజయ్ కుమార్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బూడిది గోపి, దళిత యువజన సంఘం జిల్లా నాయకులు గూడరు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




మహిళా జన గర్జన పోస్టర్ ను ఆవిష్కరణ చేస్తున్న అప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు

## ఈ నెల 29న ఆఫ్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లిలో మహిళ జన గర్జన

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**


ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ఈ నెల 29న ఉప్పరపల్లి హాప్పీ హోమ్స్ కాలనీలో మహిళ జన గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు అన్నారు. ఆప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళ జన గర్జన బ్రోచర్ ను బుధవారం ఆమె పరమరెడ్డి హిల్స్ లో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పిల్లర్ నెంబర్ 186 ఉప్పరపల్లి హాప్పీ హోమ్స్ టవర్స్ లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. అందుకే ఆ ప్రాంతంలో మహిళ జన గర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆప్ జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ ఇంచార్జి ప్రియాంక కక్కర్ హాజరౌతున్నారన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల ప్రజలందరు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను ఆప్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆఫ్ నాయకులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, బొట్ల సాయిలు, సయ్యద్ హైదర్ మహ్మద్ సోహల్, జావీద్ షరీఫ్ లు హాజరౌతారన్నారు.




డాక్టర్ ను సన్మానం చేస్తున్న డిసిపి

## డాక్టర్ నిఖిల్ కె. అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫోరెన్సిక్ మెడిసిన్ ను సన్మానించిన డిసిపి

జనగాం ప్రాంత ప్రజలకు, పోలీసు సిబ్బందికి నిరంతరం సేవలను అందిస్తూ, తన విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న డాక్టర్ నిఖిల్ కె., అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫోరెన్సిక్ మెడిసిన్ సేవలను గుర్తిస్తూ, వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ బుధవారం ప్రత్యేకంగా సత్కరించారు. డా. నిఖిల్ జనగామ ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి విధులు నిర్వహిస్తూ, అత్యవసర పరిస్థితుల్లోనూ, క్లిష్టమైన కేసులలోనూ ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలను అందిస్తున్నారన్నారు. పోలీసు శాఖకు సంబంధించిన వివిధ కేసుల దర్యాప్తులో పిఎంఈ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి సందర్భాల్లో డాక్టర్ సమయపాలన, నైపుణ్యం పోలీసు దర్యాప్తుకు ఎంతో తోడ్పడుతున్నాయని డీసీపీ పేర్కొన్నారు. అలాగే, ప్రజల పట్ల సేవాభావంతో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖిల్ ని శాలువాతో సత్కరించి, వారి సేవలను, జనగామ ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి వైద్యులందరి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పండరి చేతన్ కుమార్, పోలీసు అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.




## కొడవటూరు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**80 రోజుల కానుకల ఆదాయం 3,59,197/-**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని బచ్చన్నపేట మండలం, కొడవటూరు స్వయంభు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ 3,59,197 సమకూరినట్లు ఈఓ చిందం వంశీ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. 2026 జనవరి 04 నుండి 2026 మార్చి 24వరకు భక్తులు హుండీలో సమర్పించిన 80 రోజుల కానుకల ఆదాయాన్ని ఆలయ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, గ్రామ సర్పంచ్ నీల కవిత మురళి, ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి, మాజీ దేవస్థానం డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది లక్ష్మీకాంత్ రెడ్డి, మహబూబాబాద్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవ సమితి వారు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



నకిలీ ఐస్ క్రీమ్ తయారు చేస్తున్న వారి ని అరెస్ట్ చేసిన పోలీసులు

## జై బోలేనాథ్ పేరుతో నకిలీ ఐస్ క్రీమ్ తయారు చేస్తున్న స్థావరంపై పోలీసుల దాడులు

**బుద్వేల్, మార్చి 25 (ప్రభాత ఉదయం)**




శివరాంపల్లి లో నకిలీ ఐస్ క్రీమ్ తయారీ చేస్తున్న కంపెనీ పై అత్తాపూర్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండ జై బోలో ఐస్ క్రీమ్ పేరుతో నకిలీ ఐస్ క్రీమ్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలను కూడా ఇందులో వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. టాస్కోర్స్ పోలీసులతో పాటు అతా పూర్ పోలీసులు ఈ దాడులలో పాల్గొన్నారు. బోలేనాథ్ అనే కంపెనీ నిర్వాహకులు అన్ని అనుమతులు తీసుకుని నాణ్యమై ఐస్ క్రీమ్ను తయారు చేస్తున్నారు. అయితే జై బోలో నాథ్ అనే పేరు పెట్టుకున్న కొందరు నాసిరకం ఐస్క్రీమ్లు తయారు చేస్తు తమ పేరును వాడుకుంటున్నారని బోలేనాథ్ ఐస్ క్రీమ్ కంపెనీ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు తో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు...



అవగహన కల్పిస్తున్న సిఐ

## షామీర్‌పేట్ గ్రామంలో సైబర్ క్రైమ్ పైన అవగాహన కార్యక్రమం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

వరంగల్ పోలీస్ కమీషనర్ (సీపీ) ఆదేశాల మేరకు, కమిషనరేట్‌కు చెందిన జాగృతి పోలీస్ కళాబృందంతో కలిసి సీఐ సత్యనారాయణ రెడ్డి , ఎస్ఐ రతీష్ ఆధ్వర్యంలో జిల్లా లోని షామీర్‌పేట్ గ్రామంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల నివారణ, అత్యవసర సమయంలో డయల్ 100 వినియోగం, గ్రామీణ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తూ, కళాబృందం తమ పాటల రూపంలో, కథల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ విలువల ప్రాముఖ్యత, తల్లిదండ్రులతో మంచి సంబంధాలు కొనసాగించడం, పిల్లల సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. యువత మంచి అలవాట్లు అలవరుచుకుని, చెడు ప్రభావాలకు దూరంగా ఉండి, విద్య, వ్యక్తిత్వ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. మొత్తంగా ఈ కార్యక్రమం ప్రజల్లో అవగాహన పెంపొందించి, సమాజంలో భద్రతా భావనను మరింత బలోపేతం చేయడంలో సహాయపడింది. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శక ఓటరు జాబితా కోసమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జిల్లా లో పారదర్శకం గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మాస్టర్ ట్రైనర్లు ( తహసీల్దార్ లు రఘునాథ్ పల్లి, చిల్పూర్ ) ద్వారా తహసీల్దార్ లకు, నియోజకవర్గ స్థాయి ట్రైనర్లకి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మీద బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత ముఖ్యమని తెలిపారు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు అనుగుణంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, తదితర పనులు ఖచ్చితత్వం తో క్షేత్ర స్థాయి లో చేయాలిసి ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయి లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగం గా ఎన్యుమరేటర్ అప్లికేషన్ పైన బిఎల్ఓ లు పూర్తి అవగాహన కలిగి ఉండి ఓటర్లకి అందులో ఉన్న వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో లు గోపి రాం, వెంకన్న, తహసీల్దార్ లు, ఎలక్షన్ డి టిలు పాల్గొన్నారు.

## రాజీ మార్గంలో వివాదాలకు పరిష్కారం

**ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం**

**లోక్ అదాలత్ ద్వారా సమస్య లు పరిష్కారం**

**కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**



ఈ నెల 28న శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని తెలిపారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన, వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు అన్నారు. చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దని, జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యమని, లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుందని, ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో పరిష్కారం జరుగుతుందన్నారు. "ప్రజలు, పోలీసులు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించు కోవచ్చున్నారు.

# విత్తనపత్తి రైతులకు న్యాయం చేయాలి

**గత సంవత్సరం పంటకు జీవోటీ ఫలితాల్లో 80శాతం పైగా వచ్చిన వాటికి పేమెంట్ చెల్లించాలి.**

**రైతులతో ఒప్పందాలు చేసుకొని పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా రేట్లు ఇవ్వాలి: ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**



**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం)**

జిల్లాలో విత్తనపత్తి కంపెనీలు మరియు ఆర్గనైజర్ల చేతుల్లో జిల్లా రైతులు పెద్ద ఎత్తున మోసపోతున్నారని వెంటనే రైతులకు న్యాయం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కు వినతిపత్రం అందజేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు పండించిన విత్తనపత్తిని నేరుగా ఆయా కంపెనీలకు మధ్యవర్తుల ద్వారా డిసెంబర్ నెలలో పంటను చేతికి ఇవ్వగా ఆర్గనైజర్లు జిన్నింగు మరియు డిలీటింగ్ చేసిన పిమ్మట విత్తనాలను ఆయా కంపెనీలకు సరఫరా చేస్తారని,అనంతరం ఆయా కంపెనీలు జిఓటి పరీక్షలు నిర్వహించి, ఫలితాల్లో పాసైన విత్తనపత్తికి మూడు నెలల సమయం తర్వాత కంపెనీలు మధ్యవర్తుల పేమెంట్ చెల్లించినా,ఆర్గనైజర్లు మాత్రం వచ్చే పంటకాలం వరకు అనగా (జూన్ నెల మాసం) వరకు రైతులకు పేమెంట్ ఇవ్వకుండా అప్పటి వరకు వడ్డీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. కావున ఫలితాలు వెలువడిన వెంటనే మూడు నెలలలోపు ఏప్రిల్ మొదటి వారంలోనే రైతులకు పేమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ.టి ఫలితాల్లో విత్తనపత్తి ఫెయిల్ కాకున్నా ఆర్గనైజర్లుగా ఉన్న మధ్యవర్తులు ఫెయిల్ అయినట్లు నిర్ధారిస్తూ రైతులను నయవంచనకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ ప్రక్రియ కంపెనీలు ఫౌండేషన్ సీడును రైతులకు అందజేసినప్పుడు రైతుల యొక్క డాక్యుమెంట్లు అనగా ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్ పుస్తకాలు తీసుకున్నప్పుడు ఫెయిల్ అయిన సమాచారాన్ని రైతులకు నేరుగా అధికారికంగా ధ్రువీకరణ పత్రం ద్వారా పంపాలని తెలిపారు. ఆయా కంపెనీలు ఇలాంటి వడ్డీలు లేకుండా పెట్టుబడి ఇస్తున్నా జిల్లాలో ఉన్న మధ్యవర్తులు మాత్రం రైతులపై వడ్డీలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. జిన్నింగ్ పేరిట , ఇన్సూరెన్స్ పేరిట రైతులపై మధ్యవర్తుల దోపిడీ పెద్ద ఎత్తున కొనసాగుతుందని అలాగే రైతుల ఎదుట కనీసం దూదిని తూకం వేయకుండా మోసం చేస్తూ దూది రేట్లు కూడా పట్టికలో ప్రదర్శించడం లేదన్నారు. గతంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు కమీషన్ సమావేశంలో 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన విత్తన పత్తికి పేమెంట్ ఇస్తామని 13వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో విత్తన పత్తి కంపెనీలు , ఆర్గనైజర్లు హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు ఆ హామీ ఎలాంటి కొలిక్కి రాలేదని పేర్కొన్నారు. కంపెనీలు రైతులతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకొని పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా విత్తనపత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన వాటికి వెంటనే రైతులకు పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వెంటనే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో విత్తనపత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మండల అధ్యక్షులు విష్ణు, బలరాం నాయుడు, మండల నాయకులు ప్రేమ్ రాజ్, గోపాల్, గొర్ల తిమ్మప్ప, వెంకటేష్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు ఉల్లంఘనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవు

**కూకట్ పల్లి, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన వేసవి సెలవుల సమయంలో కళాశాలలు ఏ విధమైన రెగ్యులర్ క్లాసులు, ప్రత్యేక కోచింగ్ లేదా రెండవ సంవత్సరం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఎస్ యూ ఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పిస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న కళాశాలలపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎంసెట్ కోచింగ్ పేరుతో, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధం చేస్తున్నామనే నెపంతో, కొన్ని కళాశాలలు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు అవుట్‌గోయింగ్ విద్యార్థులను కూడా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం, చట్ట ఉల్లంఘన. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎన్ ఎస్ యు ఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని అన్ని కళాశాలలకు గట్టిగా హెచ్చరిస్తున్నామని, వెంటనే స్పెషల్ క్లాసులను నిలిపివేయాలి. లేనిపక్షంలో, సంబంధిత కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు, తెలంగాణ ప్రభుత్వ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు సహా, తీసుకునేలా మేము పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## నేడు ఐటిసి పరిశ్రమ నిధులతో సమకూర్చిన ఆటోలు, కంప్యూటర్ల పంపిణీ

**హాజరుకానున్న పటాన్ చెరు ఎమ్మెల్యే**

**పటాన్ చెరు, మార్చి 25 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని ఐటీసి పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన ఆటోలు, కంప్యూటర్ల ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా పంపిణీ చేయనున్నట్లు బొల్లారం డివిజన్ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ నర్సింహులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. గురువారం జరగనున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై పరిశ్రమ సమకూర్చిన ఎనిమిది విద్యుత్ ఆటోలు, ప్రభుత్వ పాఠశాలలకు పదిహేను కంప్యూటర్ల పంపిణీ చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై జరుగుతున్న అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దు

### డిప్యూటీ కమీషనర్ ప్రకటన

**బొల్లారం డివిజన్ పరిధిలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై పత్రికా ప్రకటన విడుదల**

**పటాన్ చెరు, మార్చి 25 (ప్రభాత ఉదయం):**

ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు, మంజూరుపై బొల్లారంలో జరుగుతున్న పరిణామాలపై అమీన్ పూర్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి నివాస సౌకర్యం లేని, అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తుల రూపంలో సమాచారం సేకరించి మూడు కేటగిరీలు గా విభజించిందని అందులో భాగంగా ఎల్ 1 ద్వారా సొంత నివాస స్థలం కలిగి ఉండి సొంత నివాసగృహం లేని వారిగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం నూతన సొంత నివాస గృహం నిర్మాణమునకు రూ. ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని వెల్లడించారు. అదేవిధంగా ఎల్ 2 ద్వారా సొంత నివాస స్థలము లేకుండా సొంత నివాస గృహము లేని వారిగా గుర్తించారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం అనువైన స్థలం సేకరించి డబుల్ బెడెడ్ ఇండ్లు నిర్మాణం చేసి లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, పావర్టీ లైన్ పైబడిన వారు, ఇదివరకే ప్రభుత్వం నుండి లబ్ధి పొందినవారు, మొదలగువారు ఈ పథకానికి అనర్హులుగా పేర్కొన్నారు. ఈ విధంగా స్వీకరించిన సమాచారాన్ని మూడు జాబితాల రూపంలో ప్రకటించిందని చెప్పారు.అయితే బొల్లారం డివిజన్ పరిధిలో కొందరు వ్యక్తులు ఎల్ 2 జాబితా చూపించి వీరికి ఇంటి స్థలము, ఇండ్లు మంజూరైనట్లు ప్రజలకు తప్పుడు సమాచారం అందించి వారిని తప్పుడు మార్గంలో ప్రభావితం చేస్తున్నట్టు ఫిర్యాదు అందిందని ఆ ప్రకటన లో పేర్కొన్నారు. కావున బొల్లారం డివిజన్ ప్రజలందరూ గమనించి ప్రభుత్వం నుండి అర్హులైన వారికి స్థలం లేదా నివాస గృహాలు మంజూరీలు వచ్చిన వెంటనే ఇందిరమ్మ కమిటీ ద్వారా, పత్రికా ప్రకటనల ద్వారా అందరికీ తెలియజేయడం జరుగుతుందని ప్రకటించారు. అంతేకాకుండా సర్కిల్ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై జాబితా ఉంచడం జరుగుతుందని,ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి నివాస స్థలాలు, నివాస గృహాలు మంజూరు ఉత్తర్వులు వెలువడ లేదని, కావున ఎలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మి పట్టణ ప్రజలు మోసపోవద్దని పత్రికా ప్రకటన ద్వారా అధికారులు తెలియజేసారు.

## పెట్రోలియం ఉత్పత్తులు (పెట్రోల్, డీజిల్) కొరత లేదు

**అవసరానికి మించిన ఇంధనం కొనుగోలు చేయవద్దు**

**దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, దేవరుప్పుల, మార్చి 25(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని దేవరుప్పుల మండలం, పరిసర ప్రాంత ప్రజలకు పెట్రోలియం ఉత్పత్తులు (పెట్రోల్, డీజిల్ ) ఐఓసీల , బీపీసీల్ , ఎచ్పిసిఎల్ వంటి మూడు ఆయిల్ కంపెనీల వద్ద సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల సోషల్ మీడియా వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై అధికంగా ఇంధనం కొనుగోలు చేయడం వల్ల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలిక కొరత ఏర్పడింది. అయితే ఆయిల్ కంపెనీలు నిరంతరం సరఫరా చేస్తూ అన్ని అవుట్‌లెట్లలో సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచుతున్నాయన్నారు.దయచేసి ఎవరూ ఆందోళన చెందకుండా, అవసరానికి మించిన ఇంధనం కొనుగోలు చేయవద్దని మనవి చేశారు. ఇది తాత్కాలిక పరిస్థితి మాత్రమే. ఎప్పటికప్పుడు పెట్రోలియం ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని దయచేసి శాంతంగా ఉండి సహకరించగలరని కోరారు.



పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న బిసి నాయకులు

## బీసీ, కురుమ సంఘం ఆధ్వర్యంలో డా.చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, కేంద్ర సంగీత నాటక అకాడమీ జాతీయ పురస్కార గ్రహీత, ఒగ్గుకళా సామ్రాట్ డాక్టర్ . చుక్క సత్తయ్య 91వ జయంతిని పురస్కరించుకొని మార్చి 29 ఆదివారం నాడు ఘనంగా నిర్వహించుకోబోయే విగ్రహావిష్కరణ మహోత్సవానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజా కళాకారులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ అధ్యక్షతన, జరిగిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ కురుమ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు కురుమ, కౌన్సిలర్లు సేవెల్లి మధు కురుమ, దామెర రమ రాజు, జనగామ బీసీ సంఘం అధ్యక్షులు దూడల సిద్ధయ్య గారు, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ ధర్మపురి శ్రీనివాస్, జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు , జనగామ జిల్లా కురుమ సంఘం మహిళా అధ్యక్షురాలు దామెర మల్లికాంబ , కురుమ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ సంఘం అధ్యక్షులు కడకంచి మధుసూదన్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం యువజన ఉపాధ్యక్షులు ఆలేటి రాజు కురుమ, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొరిగే రవి కురుమ, బచ్చన్నపేట మండలం కురుమ సంఘం అధ్యక్షులు జూకంటి కిష్టయ్య , రాష్ట్ర ఒగ్గుబీర్ల సంఘం గౌరవ సలహాదారుడు చౌదరపల్లి రోశయ్య, జనగామ ఒగ్గు బీర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొరిగే రామచంద్రం కురుమ, మంగ రామకృష్ణ, దయ్యాల శ్రీనివాస్, ఎండ్ర వైకుంఠం, కేమిడి ఉపేందర్, పోరెల్లి సిద్ధులు, జాయ సత్తయ్య, నిమ్మల కుమార్ స్వామి, కొత్తపెల్లి అవినాష్, సలేంద్ర శ్రీనివాస్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కోసం జనం బారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రభాత ఉదయం)**



రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత వస్తుందనే అపోహతో జనం సిలిండర్లు కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్ద ఖాళీ సిలిండర్లలతో బారులు తీరుతున్నారు. వంట గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం ప్రకటించినా పట్టించుకోవడం లేదు. తాజాగా అవసరం లేకున్నా భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని భావిస్తూ డబుల్సలిండర్ల వినియోగదారులంతా బుకింగ్ చేసుకుంటున్నారు. దీంతో ప్రస్తుతం నిజంగా గ్యాస్అవసరం ఉన్న వారికి దొరకడం లేదు. ఇటీవల ఇరాన్ -- ఇజ్రాయిల్ -- అమెరికాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందేమోనన్న భయంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద ఎల్పీజీ సిలిండర్ల కోసం వినియోగదారులు భారీగా బారులు తీరారు. రానున్న రోజుల్లో సిలిండర్లు దొరకడం కష్టమంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్ కావడంతో గ్యాస్ సిలిండర్ కోసం ఉదయం నుంచే మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో ఏజెన్సీ ముందు క్యూలలో నిలబడ్డారు. దీంతో ఏజెన్సీ వద్ద మరింత రద్దీ నెలకొంది. గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే డెలివరీకి కనీసం పదిరోజుల సమయం పడుతోంది. గ్యాస్ సిలిండర్ తీసుకున్న 45 రోజుల తర్వాతనే గ్యాస్ తిరిగి బుక్ చేసుకోవాలని నిబంధనలు విధించారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ, సాంకేతిక లోపాల కారణంగా డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డిఎసి ) నెం బర్లు మొబైల్కు రాకపోవడంతో ఏజెన్సీ సిలిండర్లను సరఫరా చేయడం లేదంటు వినియోగదారులు ఆరోపించారు. మరోపక్క గ్యాస్ బుకింగ్ గడువు కూడా పెంచడం వినియోగదారులకు సమస్యగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు. దీనిపై జిల్లా అధికారులను వివరణ కోరగా జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని, బుక్ చేసుకున్న వెంటనే ఏజెన్సీల ద్వారా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు.



## మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి

**మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం)**

జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధించి శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్, అంగన్వాడి కేంద్రాల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగేలా వివరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించాలన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా, ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి , డిడబ్ల్యుఓ సునంద, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, అటవీ, రెవెన్యూ, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిరుపేదపై వరాల జల్లు.. "ఇందిరమ్మ" ఇల్లు..

**కొండాపురంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేయించిన మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రభాత ఉదయం)**

ఇందిరమ్మ ఇల్లు గూడు లేని నిరుపేదలకు వరాల జల్లు అని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు అన్నారు. కొండాపురం గ్రామంలో పులుసు తిమ్మారెడ్డి అనే లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గృహప్రవేశం అంగరంగ వైభవంగా చేయించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ నిరుపేదలను ఇంటి యజమానులను చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దానిని అంకితభావంతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పవన్ కుమార్‌రెడ్డి, మండలాధ్యక్షులు ఉరుకుందు , కేటిదొడ్డి సర్పంచ్ నారాయణ, నాయకులు తిమ్మారెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కుమారి చుక్క లక్ష్మీ ప్రణీత రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం)**

ప్రముఖ సామాజికవేత్త చుక్క సుదర్శన్ రెడ్డి కూమార్తె చుక్క లక్ష్మీ ప్రణీత రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గద్వాల వారి నివాసంలో చిన్నారుల మద్య కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆయుష్‌రెడ్డి, అశ్విత్, వైష్ణవ్ తేజ్, తేజ, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.













# శ్రీ రామాలయంలో ఆధ్యాత్మిక శోభ

## చైతన్య విల్లాస్ రామాలయంలో ఆలరింపచేసిన భక్తి గేయాలు

**రాజేంద్రనగర్, మార్చి25(ప్రభాత ఉదయం)**

ఉప్పరపల్లిలోని చైతన్య బిల్లాస్ కాలనీ లో గల శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.డాక్టర్ శశి వారి బృంద సభ్యులు అన్నపూర్ణ , శేషు , అపూర్వ , సామ్య , ఈశ్వరి లా నేతృత్వంలో మృదంగం వెంకటాచార్యులు ఆలపించిన భక్తిబి గేయాలు ఆలరింప చేశాయి. లక్ష్మీకాంతరెడ్డి, ఊర్మిలమ్మ బృందం భక్తి పరవశంతో ఆలపించిన గేయాలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. కార్యక్రమం నిర్వాహకురాలు కామేశ్వరి ద్విభాషి, ఆలయ కమిటీ ప్రతినిధులు పద్మశ్రీ, వనిత రెడ్డి, జ్యోశి, ఆదర్శ శుక్లా ఏర్పాట్లు చేశారు.









## కూకట్‌పల్లి డిపో బస్సులే కావాలి

### జనగామ డీఏం వైఖరి పై బచ్చన్నపేట ప్రజల ఆగ్రహం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25(ప్రభాత ఉదయం):**

జనగామ డిపో మేనేజర్ పరిస్థితి కూట్లో రాయి తియ్యలేనోడు ఏట్లో తీసిన చందంగా ఉందని బచ్చన్నపేట మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జనగామ జిల్లాలో పలు ప్రాంతాలకు బస్సులను నడిపించే శక్తి లేదు కానీ గత కొంత కాలంగా బచ్చన్నపేట పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్ పల్లి డిపో బస్సు, జగద్గిరిగుట్ట నుంచి బచ్చన్నపేట వరకు ఉదయం నుంచి రాత్రి వరకు పలు ట్రిప్ లను నడుపుతూ రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు ప్రయాణికుల విలువైన సమయాన్ని వృథా కాకుండా సేవలు అందిస్తున్న తరుణంలో, కూకట్ పల్లి డిపో బస్సు లను నడపకుండా జనగామ డిపో మేనేజర్ అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని అగ్రహం వ్యక్తం చేసారు.కూకట్ పల్లి బస్సులను రాకుండా చేసి బచ్చన్నపేట ప్రజల మెరుగైన రవాణా సౌకర్యాలను హరించివేస్తున్న డీఏం వైఖరి హేయమైన చర్యగా అభివర్ణించారు. సంవత్సరం పైగా బస్సులు నడిపిస్తుంటే ఇప్పుడు మేల్కొని జనగామ డిపో పరిధిలో బచ్చన్నపేట ఉంది కాబట్టి మేమే బస్సులు నడుపుతామనే జనగామ డిపో మేనేజర్ వైఖరిని వ్యతిరేకిస్తున్నామని ప్రజలు అన్నారు. తమకు జనగామ డిపో బస్సులు వద్దు కూకట్ పల్లి డిపో బస్సులు కావాలని సంబంధిత మంత్రికి, చైర్మన్, ఎండీని మండల ప్రజలు కోరుతున్నారు.




## హోటళ్ల ముందు కట్టెల పొయ్యిలు

పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం వంట గ్యాస్‌పై పడుతోంది. జిల్లాలో సిలిండర్ల కొరత ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . జిల్లాలో గ్యాస్ కొరత లేదని అధికారులు ప్రకటిస్తున్నా ఏజెన్సీ నిర్వాహకులు సరఫరా చేయడం లేదని, బుకింగ్ విషయంలో సైతం సమస్యలు వస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. జిల్లా కేంద్రంలో వాణిజ్య సిలిండర్లు సరఫరా నిలిపివేయడంతో పలు హోటళ్ల ముందు కట్టెల పొయ్యిలు కనపడుతున్నా యి. వాణిజ్య అవసరాలకు సిలిండర్లు సరఫరా కాకపోవడంతో హోటళ్ల నిర్వాహకులు కట్టెలపొయ్యి మీద భోజనం తయారీ చేస్తున్నారు. గ్యాస్‌బుడ్డిలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, హో టళ్లు మూసివేస్తే తాము ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ప్రత్యామ్యాయంగా కట్టెల పొ య్యిల మీద వంట చేస్తున్నామన్నారు.
.





## గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాం: సర్పంచ్ శ్రీనివాసులు

**కొత్తకోట, మార్చి 25(ప్రభాత ఉదయం)**

రామకృష్ణాపురం గ్రామంలో సవరమ్మ దగ్గర వేసిన బోరు, మీరాసిపల్లి రోడ్డుకు వేసిన రెండు బోరు మోటర్ లు అమర్చారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాసులు మోటర్లు ఆన్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి ఉప సర్పంచ్ తాహెర్ వార్డు సభ్యులు గఫార్ మోహన్ బాబు మోహన్ నరసింహ ,మాజీ ఉప సర్పంచ్ జగదీష్ మాజీ వార్డు సభ్యులు భరత్ వహీద్ జయరాజ్ గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో మెడల్ విజేతల అభినందన సభ

**రాజేంద్రనగర్, మార్చి25(ప్రభాత ఉదయం)**

ఆర్.బి.వి.ఆర్. ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇటీవల సైబరాబాద్ కమిషనరేట్ లో జరిగిన 4 వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో మెడల్ సాధించిన విజేతల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ ఐ పి ఎస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాడమీ డైరెక్టర్, 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో అకాడమీ క్రీడాకారులు మొత్తం 88 మంది పాల్గొని, 63 పతకాలు సాధించడం గొప్ప విజయమని అభినందించారు. అదే విధంగా, భారతదేశంలో క్రీడాకారులు తమ వ్యక్తిగత ప్రతిభతోనే రాణిస్తున్నారని పేర్కొన్నారు. అకాడమీలో ఉన్న స్విమ్మింగ్ పూల్, క్రీడా భవన్ లోని అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకొని మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జాతీయ స్థాయికి వెళ్లే క్రీడాకారులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. అలాగే పిటిసి, కరీంనగర్, అంబర్ పెట్ మరియు టి జి పి ఏ సిబ్బంది కూడా మంచి ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్స్ కు లైసన్ ఆఫీసరుగా అసిస్టెంట్ డైరెక్టర్ పి సి వి రమణ, డి ఎస్ పి ఏ. తిరుపతి లను అకాడమీ డైరెక్టర్ ప్రత్యకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటగా అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకట రావు మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ కు సంబంధించిన, క్రీడాకారులు, వారు సాధించిన పతకాల గురించి తెలిపారు. లైసన్ ఆఫీసర్ డి ఎస్ పి ఏ. తిరుపతి ఈ అభినందన సభకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి మురళీధర్ ఐ పి ఎస్, జి కవిత, ఎన్ వెంకటేశ్వర్లు, శ్రీరామ్ మూర్తి, కేర్ కే ప్రసాద్, మధుకర్ స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్స్ జి వెంకటరావు, నాగేశ్వర రావు, వేమా శ్రీనివాస రెడ్డి, వి శ్రీనివాస రావు, కె నరహరి , డి ఎస్ పి లు ఆదూరి శ్రీనివాసరావు, ఎమ్ సందీప్ రెడ్డి, సతీష్ కుమార్, పి జి రెడ్డి, బి కృష్ణ, ఏ తిరుపతి మరియు పతాక విజేతలు, అకాడమీ సిబ్బంది పాల్గొని విజయవంత చేశారు.



## చిట్కుల్‌లో శాస్త్రోక్తంగా శ్రీ సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### ముగిసిన ద్విదినాత్మక ప్రతిష్ఠాపన క్రతువులు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీ వాసులు, భక్తులు

**పటాన్ చెరు, మార్చి 25 (ప్రభాత ఉదయం):**

ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది.గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుమూహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు.ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు.విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608